# టెక్కుమాస్టర్



వడ్లమన్నాటి కుటుంబరావు

సుందరమూర్తి పేరుకు తగ్గ అందగాడు. తెల్లటి డ్రస్సుతో నీటుగా ఉంటాడు.

ఆఫీసు వర్కులో ఎక్సలెంట్! టైముకు ఆఫీసుకు వచ్చి వెళ్ళటం అతని దగ్గరే నేర్చుకోవాలి. కానీ మా సెక్షనులో అతనంటే ఎవరికీ ఇష్టం లేదు. అందరూ ''టెక్కుమాస్టర్'' అంటారతన్ని.

నా సీటులో వర్కు కొంచెం తక్కువనే చెప్పాలి అందులో కొత్తగా జేరానేమో సెక్షన్ హెడ్ నాకుకొంచెం కన్సిడిరేషన్ ఇస్తున్నారు. అసలేనాకు పరిశీలనాసక్తి ఎక్కువ. దానికి తోడు ఆఫీసులో టైం మిగిలిపోతూ ఉంది. అందువల్ల నా దృష్టి ''టెక్కుమాస్టర్''— అదే సుందరమూర్తి మీద పడింది.

అతను మితభాషి అన్నది తేలిపోయింది.

ఆఫీసు ప్యూను వచ్చి ''మూర్తిగారూ! మిమ్మల్ని అయ్యగారు రమ్మంటుండారు.'' అన్నాడు.

ఆఫీసరు దగ్గిరికి వెళ్ళటానికి సీటులోంచి లేచాడు సుందరమూర్తి.

ఆ ప్యూను మళ్ళీ అందుకుని ''అయ్యగారి దగ్గర ఓ బ్రొరమీసాల బొజ్జదేవర కూర్చొని ఉన్నాడు. నేను మీ దగ్గర కొచ్చేటప్పుడు ఆయన చెయ్యి బరువుగాఉన్న జేబులోకి వెళ్లబోతోంది''అన్నాడు ఇకిలిస్తూ.

''ఈ సంగతి ఆఫీసరు గారికి చెబితే నీకు మెమో రాబోతుంది. జాగ్రత్తగా డ్యూటీ చెయ్యి!'' అన్నాడు సుందరమూర్తి కరుకుగా.

''అమ్మబాబోయ్'' అని నెత్తిన చెయ్యి పెట్టుకున్న ఆ ప్యూను ... ''బాబ్బాబు! పిల్లలుగలోణ్ణి! క్షమించండి! నేను అయ్యగారి గురించి మీ దగ్గిరఏమీ అనలేదు'' అన్నాడు దాదాపు సుందరమూర్తి కాళ్ళు పట్టుకున్నట్టుగా.

విదిలించుకుని వెళ్ళిపోయాడు సుందరమూర్తి.

''ఎంత టెక్కో ఈయనకి. పెద్ద సత్యహరిశ్చంద్రుడిలాగ చెపుతాడు కబుర్లు'' సుందరమూర్తి మీద తనకున్న అక్కసంతా వెళ్ళగక్కుకున్నాడు ప్యూను — అతనువెళ్ళిన తరవాత.

ఓ పదినిమిషాల తరవాత ఆఫీసరుగారి రూంలోంచి బయటపడ్డాడు సుందరమూర్తి. ఆఫీసరుగారేమన్నా అక్షింతలు వేస్తారేమో... సుందరమూర్తిని ఆట పట్టించొచ్చు, అని కాసుకు కూర్చున్నారు, మా సెక్షన్‌లోని స్టాఫు ఒకరిద్దరు. అలాంటి ఛాయలేమీ లేకపోయేసరికి, అందులో ఒకతను ''ఏంగురూ! ఫైర్ బ్రాండ్‌గారితో ఇంతసేపు భేటీ వేశావు ఏంకథ?'' అన్నాడు లేని నవ్వు ముఖానికి పులుముకుంటూ.

''నువ్వు బకెట్టుతో నీళ్ళుతెచ్చి ఆర్పుతావని వెయిట్ చేస్తున్నానోయ్'' అన్నాడు సుందరమూర్తి సీరియస్‌గా.

అంతే! అవతలతని నోరు ఠక్కున మూత పడిపోయింది. ఓ రెండు నిముషాలాగి సుందరమూర్తి డిస్పాచ్ సెక్షనుకి వెళ్ళగానే, ఇందాకటతను తనపక్కనున్న కొలీగ్‌తో ... ''ఈ సుందరమూర్తి గాడికి మరీ ఇంత టెక్కెంటి టోయ్...వీడు రోజూ అన్నంలో ఓ సొఫ్టికిలో

పెండ్లి ముందు, తర్వాత



వ్యక్తిగత గుప్తరోగము లకు శాస్త్రీయమైన చికిత్స జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు తప్పక ...

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్

Dr. RAI (GOVT.REGD.)

ఉ. 8.00 నుండి 1గం. వరకు సా. 4 నుండి రాత్రి 8.30 వరకు

ఆదివారం సెలవు లేదు

రాయ్ మెడికల్ హాల్

ESTD 1950

విజయవాడ-2. Ph: 74658



HIGH STANDARED BOOKS

Choice of Millions

రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు 35/- 300 కుటీర పరిశ్రమల గైడు30/- సెక్స్ అట్లాస్ (యు.ఎస్.ఏ ప్రచురణ)- 15/పడక గదిలో 68 రంగుల ఫోటోలు 15/- పురుషుడు స్త్రీని వశపరచుకునే విధానం15/- కామ సూత్రాలు – (వాత్సాయన)15/- కోక శాస్త్రం – (112 బొమ్మలతో)15/-144 రహస్య కెమెరా ఫోటో ఆల్బమ్ 30/-

POSTAGE Rs. 4/-Extra

STAR BOOK DEPOT

(AP) Aligarh-35



HEADACHE COLD · BODY-ACHE · FLUES FEVER · TOOTHACHES

PANJON®

తలనొప్పి, జలుబు

పంటినొప్పి, ఫ్లూజ్వరము

ఒళ్ళునొప్పులకు

పెన్‌జోన్®

టాబ్లెట్ తీసుకోండి...సత్వర బాధానివారణ పొందండి



UNITED PUBLICITIES



విజయ B.Ed. కాలేజి

రాజావీధి, గూడూరు-524101

(అన్నామలై యూనివర్శిటీ కోర్సు)

ఇది మా కాలేజి నుండి పోవు '3'వ బ్యాచ్ 1981-1982


కోర్సు : ఒక సంవత్సరం; పోస్టల్/ఓరల్

అర్హత : B.A; B.Com; B.Sc; M.A; M.Com; M.Sc.

సెంటర్స్ : అనంతపురం; నెల్లూరు ★ టీచింగ్ ప్రాక్టీస్ : తెలుగు మీడియం

ప్రాక్టికల్స్ : తెలుగు మీడియం ★★ వివరములకు 2-50 రూ.లు M.O. చేయండి,





ఫిలిప్స్ కమాండర్ పై గొప్ప తగ్గింపు

అసలు ధర రూ. 510/-

తగ్గింపు ధర రూ. 470/-

కరంటుకు కూడ మార్చుకొనవచ్చు

ఆడియోవిజన్

ప్రకాశంరోడ్, విజయవాడ-2.

Phone : 76369


# పెక్కు మాష్టర్

నీను మిరపకాయల కారం వేసుకుని తినిరాదు గదా!'' అన్నాను చిరాకుగా

''పో నీ వో య్! ఆ ఏకాకి గాడితో మనకేమిటి? మానర్‌లెస్ క్రీచర్'' అని సపోర్టు చేసిన అతని కొలీగ్, సుందరమూర్తి రాకను గమనించి పెదాలు కుట్టేసుకున్నాడు.

ఇంకోరోజు, మా సెక్షన్‌లో ఒకతను, సుందరమూర్తి దగ్గరకొచ్చి, ఓ పది తెల్ల కాగితాలు, ఓ అరడజను కార్బన్లు బదులు అడిగాడు.

అంతే! తారాజువ్వలా లేచాడు సుందరమూర్తి అతనిమీద. ''నేనేమన్నా స్టేషనరీ షాపు పెట్టాననుకున్నావా? ఇంకోసారి ఇలా అడిగితే బాగుండదు–'' అన్నాడు. పాపం ఆ వచ్చినతని ముఖం నయాపైసంత అయింది. గొణుక్కుంటూ, సణుక్కుంటూ వెళ్ళిపోయాడు

నేను రోజూ ఆఫీసుకు రావటం, సుందరమూర్తిని పరిశీలించటం, ఇలాంటి మాటలు వినటం, అతనులేనప్పుడు మిగతావారంతా అతన్ని విమర్శించటం పరిపాటయిపోయింది.

చిత్రమేమిటంటే, మా సెక్షనులోని మగవాళ్ళేకాదు, ఉద్యోగినులు కూడా అతన్ని గురించి దుయ్యబడుతూనే ఉన్నారు.

''నీకు తెలియదులే నీరజా! తానోపెద్ద హేండ్సమ్‌ననీ, నవమన్మధుణ్ణనీ అతనికి చాలా గర్వం. కంపెనీకోసం ఒకసారి కాఫీకి రమ్మని పిలిచాను. ఏమన్నాడో తెలుసా?''

''ఏమన్నాడేమిటి?'' అన్నాను నేను.

''తనకు కాఫీ అసలు అలవాటే లేదట. సారీ! అన్నాడే–సీరియస్‌గా. నువ్వు చెప్పు నీరజా! అది నన్నవమానించటం కాదూ! లేకపోతే ఈ రోజుల్లో కాఫీ అలవాటులేని పూర్ క్రీచర్ ఎవడన్నా ఉన్నాడా?'' అంది బాధగా సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మి మాటలు నిజమేననిపించాయి నాకు. అనుకోకుండా సుందరమూర్తి మీద కోపం చోటు చేసుకుంది నాలో.

''ఆ సీటు, ఆ షోకు చూస్తుంటే బాగా డబ్బున్నవాడిలా ఉన్నాడే. నవరంగ్ – ఏ.సిలో మంచి హిందీపిక్చర్ ఉంది. టిక్కెట్లు రిజర్వు చేయిస్తాను వస్తారా? అంటే ... సీరియస్‌గా ముఖంపెట్టి ''ఆడవాళ్ళతో సినిమాలకి, డ్రామాలకి' వెళ్ళటానికి కాదు,

## ఆకాశ "పక్షులు"

పశ్చిమ జర్మనీలో జరోమెర్ వేగ్నర్ అనే వ్యక్తి విమానం రెక్కలమీద నిలబడి 50 గంటల సేపు ప్రయాణం చేసి శభాష్ అనిపించుకున్నాడు. విమానం మీద గట్టిగా ఒక ప్రత్యేక చట్రాన్ని అమర్చారు. వేగ్నర్ ఈ చట్రాన్ని పట్టుకుని 50 గంటల సేపు మంచుగా మారిపోతున్న అట్లాంటిక్ మహాసముద్రం మీద ప్రయాణం చేశాడు. ఈ ప్రయాణం అంచెలలో పది రోజాలపాటు సాగింది. ఫ్రాంకుఫర్టు నగరానికి చెందిన ఒక వనిత ఒక చిన్న స్పోర్ట్సు విమానాన్ని ఉపయోగించి 5895 మీటర్ల ఎత్తు గల పర్వతం నుండి క్రిందకు దిగింది. ఈ రెండు కూడా ప్రమాదకరమైన సాహసకృత్యాలే. తరువాత ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మేఘాలలో విహరిస్తున్నప్పుడు పక్షివలె తేలిపోతున్నట్లున్నదని తెలియజేసింది.

నేనీ ఆఫీసులో ఉద్యోగం చేసేది! ఈ సారి నాదగ్గర ఇలాంటి ప్రపోజల్సు తేకండి!" అని ఖచ్చితంగా చెప్పేశాడే ఆడా మగాలకి సమాన హక్కులు కావాలనే ఈ రోజుల్లో, ఓ ఆడపిల్లతో సినిమాకి రాలేని ఈ ప్రబుద్ధుడికి... తన స్టేటస్‌కి నేనుతగనని గర్వం కాబోలే !!" అంది వసంత మూతి మూడువంకరలు తిప్పుతూ.

నాకు అనవసరమే అయినా, రోజూ సుందరమూర్తి మీద వ్యతిరేకంగా వింటం, అతని నోటిదురుసు మాటల్ని ప్రత్యక్షంగా చెవులారా వింటం నాకతనిమీద, లేనిపోని ద్వేషాన్ని కలిగించాయి.

అతనితో ఏదో విధంగా తగాదా పెట్టుకుని, ఏడిపించాలని నా మనసు ఉవ్విళ్లూరసాగింది. అతను టెక్కుమాస్టర్ అయితే నేనేమీ తక్కువదాన్నికాదు. అసలు నా చిన్నప్పటి ముద్దుపేరు చండీరాణి. సుబ్బలక్ష్మితోనూ, వసంతతోనూ నా సాహసాన్ని గురించి డిస్కస్ చేశాను.

"వద్దులే నీరజా! కల్చర్‌లేని, ఆ ఇడియట్‌తో నీకెందుకు?" అని వారించారు వారిద్దరు.

పైకి "ఇట్సాల్‌రైట్!" అని అన్నానే గాని నా బుర్రలో పురుగు తొలవటం అలా కొనసాగుతూనేవుంది. ఏదన్నా పట్టుకుంటే, ఓ పట్టాన వదిలిపెట్టే ఘటాన్నికాదు నేను. ఈ సుందరమూర్తి పొగరణచాలి! ఇతనికి మంచి మర్యాద, సభ్యతగా మాట్లాడటం నేర్పాలి వినకపోతే వినేట్టు చెయ్యాలి. ఇదీ నా ధ్యేయం!

ఒకరోజు నేనాఫీసుకు ఓ పదినిముషాలు ముందుగా వచ్చాను. సుందరమూర్తి తప్ప ఇంకా ఆఫీసు పక్షులెవరూ రాలేదు.

"హలో!" అని సాధ్యమైనంత తియ్యగా పలకరించాను

బలవంత బ్రాహ్మణార్థం లాగా అతను చేతో విష్‌చేసి ఆఫీసుఫైలు చూసుకోవటంలో మునిగిపోయాడు.

నేనెక్కువగా మాట్లాడకపోవటంవల్లగానీ లేకపోతే, నాతో గంటలు గంటలు హస్కు వేసుకు కూర్చోవాలనే మగవాళ్ల సంగతి నాకు తెలియందేమీకాదు. మరి ఈ బుద్ధావతారం మాటేమిటి? నా ఉనికినే గుర్తించకుండా కూర్చున్నాడు. తనంత అందం, ఆకర్షణా నాకూ ఉందికదా! ఏందుకంత ఫోజు. నాకు సుందరమూర్తి మీద లోలోపల మంటగా వుంది. పైకి మాత్రం తమాయించుకుని...

"మూర్తిగారూ!" అన్నాను.

నావేపదోలా చూశాడు సుందరమూర్తి.

"మీరెంతో అందంగా ఉంటారు. మీ డ్రస్సుకూడా మల్లెపువ్వులా స్వచ్ఛంగా ఉంటుంది."

"... ..."

"మీరు ఆఫీసువర్కు బాగా చేస్తారు."

"... ..."

"సిన్సియారిటీకి, పంక్చుయాలిటీకి మీరు ప్రతిబింబా..."

నా మాటలకి అతనేమీ అయిసయిపోలేదు. లేదా బిత్తరపోలేదు. నిశ్చలంగా నావేపే చూస్తూ ఉండిపోయాడు.

"మరి ఇంకా ఇంకా" అంటూ నీళ్లు నమలసాగాను నేను.

"ప్లీజ్! మైండ్ యువర్ బిజినెస్! ఇదిచాలా అర్జంటు ఫైలు, ఇంకో అరగంటలో నేను రాస్తున్న డిస్పోజల్ ఆఫీసరు గారికి స్వయంగా తీసుకెళ్ళి ఇవ్వాలి" అన్నాడు విసురుగా.

అతనలా అనేసరికి నాలోని అహం ఒక్కసారిగా దెబ్బతింది. కాసేపటిలో దాని స్థానే రోషం తలెత్తింది.

"మీ గురించి ఈ ఆఫీసులో చాలా మందికి ఎలాంటి అభిప్రాయముందోతెలుసా?" అన్నాను దురుసుగా.

"వాళ్లంతా మిమ్మల్ని రాయబారం పంపారా నా దగ్గరికి?" ముఖమంతా చిట్లించుకుని మాట్లాడి, మళ్ళీ తనపనిలో మునిగిపోయాడు

నాకు వళ్లు మండిపోయింది. "మీ బోటి మూర్ఖుల్ని ఎలా టాకిల్ చెయ్యాలో నాకు తెలుసు. ఇవ్వాళ మీరు నా మనసును గాయపరిచినందుకు, మీకు గుణపాఠం నేర్పుతాను" అన్నాను ఆవేశంగా

అతను నాకేసి కొరకొరా చూసి ఫైలు రాయటంలో పడిపోయాడు. అతని చూపులో



# పెక్కుమాష్టర్

నీలెక్కేమిటన్న భావం నాకు స్పష్టంగా కనుపించింది.

ఈ లోపుగా మా సెక్షన్ స్టాఫు మిగిలిన వాళ్ళు రావటంతో సర్దుకు కూర్చున్నాను మనసులో చెలరేగుతున్న క్రోధాగ్నిని అణిచిపెట్టి.

"ఏమిటోయ్! అలా డల్‌గా ఉన్నావు?" అన్నారు సుబ్బలక్ష్మి, వసంతలు

జరిగిందంతా వాళ్ళకు చెబితే నా పథకాలకి అడ్డు తగలొచ్చు. అందుకని... "ఆఁ! ఏం లేదు పాంట్లో నలతగా ఉంద"ని చెప్పి తప్పించుకున్నాను.

"సుందరమూర్తిని ఎలా దెబ్బతియ్యాలి? అతని పెక్కు ఎలా అణచాలి?" ఇదే నా ఆలోచన.


వసంతమీద, సుబ్బలక్ష్మిమీద పెట్టిరోజూ సూటీపోటీ మాటలంటం మొదలుపెట్టాను. మచ్చుకు..."వసంతా! నువ్వో పెద్ద అందగత్తెనని మిడిసిపడుతున్నావు గాబోలు. లోకంలో కొంతమంది అందంతో పోల్చి చూస్తే... నీ అందం వాళ్ళ కాలి గోటికి కూడా పోలదు"

"సుబ్బలక్ష్మి! నువ్వు లక్షాధికారివో... గోంగూరో.. నాకు తెలియదుగానీ... నువ్వంటే ఈ ఆఫీసులో ఎంతమందికి సదభిప్రాయం ఉంది? నీ పుల్లవిరుపు మాటలు విని అందరూ నిన్నెంత అసహ్యించుకుంటున్నారో తెలుసా? నువ్వు మారకపోతే అది నీ ఖర్మ."

"వసంతా! నీకేదో పెద్ద స్టేటస్ ఉందని ఎగిరిపోకు. నువ్వన్నా నీ పవర్తనన్నా నాకు జుగుప్స"

నీటి రియాక్షన్ ఏమన్నా ఉందేమోనని చూశాను. ఫలితం శూన్యం. సుందరమూర్తి మాటల్లో, ప్రవర్తనలో ఏమీ మార్పురాలేదు

"నేను ఓడిపోతున్నాననుకుంటే... నాకు పట్టుదల మరింతగా పెరిగింది. ఈ లోపుగా అగ్నిమీద ఆజ్యం పోసినట్టుగా... యింకో




సంఘటన జరిగింది. మా బాస్ పై ఆఫీసరు ఆఫీసు ఇన్స్పెక్షనులో మా అందరిమీద కొద్దో గొప్పో రిమార్కులు రాశాడు సుందరమూర్తికి మాత్రం అన్నిటిలోనూ "బెస్ట్" అని రాశాడు. ఏకాకిగాడు ఫస్టు కొట్టేశాడురా అని మగకోలీగ్సంతా ఏడిస్తే... ఆడవాళ్ళంతా (నాతో సహా) అసూయ పడ్డారు. దీంతో నాకు అతనిమీద ఇంకాస్త శత్రుత్వం పెరిగింది. గట్టి దెబ్బే తియ్యాలని దృఢంగా నిర్ణయించుకున్నాను.

ఆలోచించి... ఆలోచించి... ఓ చిన్న ఉత్తరం ఇలా రాశాను కాగితంమీద—

కల్చర్‌లేని సుందరమూర్తీ—

నీ మాటలు... నీ ప్రవర్తన... సభ్యతగా ఉండకపోవటం నువ్వు చేసుకున్న దురదృష్టం. ఇతరులని ఈ పెల్లాంటి మాటలతో హింసించే హక్కు నీకెవరిచ్చారసలు? ఆ రోజు నువ్వు నన్నన్న మాటలు నా గుండెను మండింపజేస్తున్నాయి. మర్యాదగా నాకు అపాలజీ చెప్పావసరే! లేకపోతే నిన్ను ప్రత్యక్షంగా అవమానించి నా కక్ష తీర్చుకుంటాను.

నే నెవరో నీకు తెలుసు.

నా పేరు "జరీనీ"

లంచ్‌టైములో ఎక్కడికో వెళ్ళి వస్తాడు సుందరమూర్తి. అతను బయలదేరబోయే సమయంచూసి, ఈ కాగితాన్ని అతనిబల్లమీద నెమ్మదిగా జారవిడిచాను.

ఫైలులో పెట్టుకుని ఉత్తరం చదువుకున్నాడు సుందరమూర్తి. అతనిముఖం జేవురిస్తుందనుకున్నాను. ప్రశాంతంగా ఆ పుత్తరాన్ని ముక్కలు ముక్కలుచేసి వేస్టుపేపరు బుట్టలో పడేశాడు అతని చేష్ట నా హృదయాన్ని ముక్కలుచేసి నేను చండీరాణినయ్యేలా చేసింది రేపు ఇతను ఆఫీసుకురాగానే నన్నేదో అసభ్యంగా మాటాడినట్టు వాతావరణాన్ని సృష్టించి, అతనిపక్కసీటులో పనిచేస్తున్న నా కాలు తొక్కినట్టుగా అల్లరి చేసి అతన్ని దారుణమైన అవమానానికి గురి చెయ్యాలని పథకం వన్నుకున్నాను

ఆ సాయంత్రం నాకు ఐదింటి తరువాత ఓ పదినిమిషాలు అదనంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది– ఓ అర్జంటు డిస్పోజలు కారణంగా.

దంచనుగా అయిదింటికి సీటు సర్దేసి ఇంటికి వెడుతున్న సుందరమూర్తి, ఓ చిన్న కాగితాన్ని ఎవరూ చూడకుండా నాచేతిపక్కగా ఉంచివెళ్ళటంనన్ను ఆశ్చర్యచకితురాల్ని చేసింది.

ఛటుక్కున ఆ కాగితాన్ని హాండ్‌కర్చీఫ్ క్రిందుగా పెట్టి ఆత్రంగా చదువుకున్నాను.

మిస్ నీరజా!

నువ్వు మొండివయితే నేను జగమొండిని. ఇంత మాత్రానికే భయపడేవాణ్ణి కాదునేను. నీకు అపాలజీ ఇవ్వడం కల్లోనివార్త. నువ్వో పెద్ద... ఫైటింగ్ హీరోయిన్ అనుకుంటే నా రూం అడ్రసు ఈ కింద ఇస్తున్నాను. వీలు చూసుకుని ఏదో టైములో రా. నీకు తోడుగా ఎంతమందినయినా తెచ్చుకో. తాడో పేడో తేల్చుకుందాం! ఓ.. కే? !

సుందరమూర్తి రదంను.

చదవగానే అగ్నిమీద గుగ్గిలం అయిపోయాను నేను. వాడు పెక్కుమాస్టరే కాదు పొగరుమాస్టరు కూడా. వీడ్ని పాతాళలోకంలోకి తొక్కాలి. ఆఫీసుపని ఆదరా బాదరాగా పూర్తిచేసి ప్యూనుకిచ్చి ఆఫీసరుగారికి

వరింపంచగానే ఏదో టక్కున మెదడులో మెరిసింది

పది నిమిషాలో సిటీబస్సెక్కి అక్కడికి చేరాను. తలుపులు ఓరగా వేసి వున్నాయి. నేనే వాటిని తోసి లోపలికి వచ్చి కూర్చున్నాను కుర్చీలో. బాత్‌రూం లోంచి నీళ్ళ చప్పుడు వినిపిస్తోంది. అమ్మయ్య! అనుకుని తేలికగా ఊపిరి పీల్చుకున్నాను.

రూం చాలా నీటుగా సర్ది వుంది. ఏ వస్తువు ఎక్కడ వుండాలో అక్కడ పొందికగా ఉంది రూం నానుకుని ఓ చిన్న గదిలా ఉంది. అది కిచెన్ కం బాత్‌రూం అని తెలుస్తూనే ఉంది.

టేబులుమీద రేడియో పక్కగా... ఓ అట్టమీద ముచ్చటగా రాసిన అక్షరాలు "దినచర్య" నా దృష్టిని ఆకర్షించాయి.

తెల్లవారుఝామున మూడు గంటలకు : అలారం వినపడగానే నిద్ర లేవటం. మూడు గంటల నుండి అయిదు గంటల వరకు : కార్టూన్లు...కథలు... నవలలు... గీతాలు. అయిదు గంటల నుండి ఆరు గంటలవరకు : కాలకృత్యాలు,కసరత్తు,స్నానం,ధ్యానం పేపరు పఠనం. ఆరు గంటల నుండి ఎనిమిదిగంటల వరకు, పై పరీక్షలకి ప్రైవేట్ స్టడీ ట్యూషన్. ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల వరకు : స్వయంపాకం... భోజనం. తొమ్మిది గంటల నుంచి తొమ్మిదిన్నరవరకు: ఆఫీసుకు కరక్టు టైముకు వెళ్ళటం. ఒంటి గంట నుండి రెండు గంటల వరకు ఉన్న లంచ్ టైంలో : రాసిన కథలు... గీసిన కార్టూన్లు వగైరాలు పోస్టు చెయ్యటం... ఆ రోజు వచ్చిన ఉత్తరాలకి బదులివ్వటం... ఓ గ్లాసు మజ్జిగ తాగి రావటం.

రెండుగంటలనుంచి సాయంత్రం అయిదు గంటలవరకు! చిత్తశుద్ధిగా ఆఫీసు పని చెయ్యటం, కాలయాపన చేసేవాళ్ళ తనని డిస్టర్బ్‌చేస్తే మాటలతో పోటు పొడవటం.

అయిదుగంటలనుంచి ఆరుగంటలవరకు! ఇంటికిరావటం(అవసరాన్నిబట్టి మార్కెట్టుకి వెళ్ళి) స్నానం.

ఆరుగంటల నుంచి ఏడుగంటలవరకు! నలభీమపాకం, ఆహారం ఆరగించటం.

ఏడుగంటల నుంచి పదిగంటల వరకు! చదవటం.

రాత్రిపదిగంటలకి నిద్రకి ఉపక్రమించడం.

దినచర్య రచన :సెక్కుమాస్టర్!

డ్రెక్షన్ : ఏకాకిగా జీవితాన్ని ప్రారంభించి,ఏకాకిగానే స్వయంకృషితో పైకొస్తున్న సుందర్ !

ఆసక్తిగా ఆసాంతం చదివిన నేను ఆశ్చర్య పోయాను. మూర్ఖుడు సభ్యతలేనివాడు అనుకుంటున్న సుందరమూర్తి, అందమైన విగ్రహంవెనుక, ఇంతకృషి,పట్టుదల, నియమ బద్ధమైన జీవితం దాగిఉందా? నా తల గిర్రున తిరిగిపోతునట్టుంది. ఇతను లక్షాధికారి కాకపోవచ్చు. అతనికృషి లక్షలు వెయ్యగలదు.

"హలో! వచ్చేశారే! మీ లా స్త్రా ర ని నాకు తెలుసు." అన్నాడు బాత్‌రూంలోంచి బయటకివచ్చిన సుందరమూర్తి. అతనికేసి ఒక్కనిముషం కన్నార్పకుండా అలా గేచూశాను. సిగ్గు పడుతూ, హడావుడిగా లుంగీ బనీను డ్రెస్‌వేసుకుని "వన్‌మినిట్"అంటూ లోపలికి వెళ్ళాడు

ఈలోపుగా నాకేదో అయిడియా వచ్చింది. రెండునిముషాల్లో చేతిలో కప్పుతో తిరిగి వచ్చాడు సుందరమూర్తి.

"మీరు పాపం కాఫీ తాగరటగా ?" దెప్పి పొడిచాను

"సుబ్బలక్ష్మి చెప్పిందా? అవును"నవ్వుతూ అన్నాడు సుందరమూర్తి.

ఆఫీసులో మాట్లాడే తీరుకు ఇప్పటికీ చాలా తేడా కనిపించింది. తాగగానే తెలిసింది— అది కాఫీకాదు బోర్నవిటా. నాలుక కొరుక్కున్నాను నేను.

కప్పు పక్కనపెట్టి, "వేనొచ్చింది మీ బోర్నవిటాలు, ఆతిథ్యాలు ఆరగించటానికి కాదు. తాడోపేడో తేల్చుకోటానికి ఎవరు జగమొండో నిరూపించుకోటానికి" అన్నాను.

"సిరిజగారూ" అతని గొంతులో మార్దవం తొణికిసలాడుతోంది.

"మీరింకేం చెప్పొద్దునాకు. ముందు అపాలజీ చెపుతారా చెప్పరా ?" కటువుగా అన్నాను.

"అపాలజీ చెప్పేంత తప్పు నేనేంచేశాను" ప్రాధేయపడుతున్నాడు సుందరమూర్తి.

"అదంతా నాకనవసరం, ముందు చెప్పాలి. అంతే."

ఏం చెయ్యాలో తోచలేదు సుందరమూర్తికి.



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
రచన
చదివారా!
వెల.15రూ/-
మీ దగ్గర బుక్ షాపుల్లో కొనండి
లేదా రూ.10లు M.O చేయండి—
మిగతా రూ.5లకు V.P పోస్టులో
పంపుతాము.
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్. విజయవాడ-520002

## తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| కాశీరామేశ్వర మజిలీ కథలు | రు. 15/- |
| గృహ వైద్యదీపిక 280 రోగాలకి | రు. 10/- |
| కొక్కోకము (కామసూత్రాలు) | రు. 10/- |
| అనుభవ వైద్యం అన్ని రోగాలకి | రు. 20/- |
| వర్తకమర్మాలు(కుటీర పరిశ్రమలు) | రు. 15/- |
| టైలరింగ్ బుక్ (బొమ్మలతో) | రు. 15/- |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

ఉషా బుక్ సెంటర్

గాంధీనగర్, తాడేపల్లిగూడెం - 1 (A P.)



వరముల బలహీనత, గుప్తరోగములకు

**ఉత్తమ చికిత్స!**



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

**Dr. Z H. ROY** Govt Regd)

**Dr. K. Kesava Rao.** (GovtRegd)

ఆసియా క్లినిక్

ఆర్.టి.సి.క్రాస్‌రోడ్

సంధ్య టాకీస్ ఎదుట,

హైదరాబాద్ - 500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప-1.



**PASS PRIVATELY**

Hr. Sec., (M.P.)
[For VIII std. Passed]

B.A., B.Com., One/Two Sittings.
[For S.S.L.C. S/Matrics]

M.A., M.Com., M.Sc., (Maths)
[For With/Without Qualification]


S.S.L.C., D.Com., (I. M. C.)

Oral/Postal Classes.

Prospectus Rs. 3/-

**Kanchi Educational Institute,**

**7, SARDAR PATEL ROAD, ADYAR, MADRAS-600 020.**


## టెక్కుమాష్టర్

ఈ లోపుగా నేను ఓరగా వున్న తలుపులు రెండూ దగ్గరికి వేసితలుపు గడియ పెట్టాను.

"నీరజా? ఏమిటి మీరు చెయ్యబోయే పని?" —కంగారుగా అన్నాడు సుందరమూర్తి.

"మిస్టర్ మూర్తీ! మీరు అపాలజీ చెప్పనన్నారుగా. అందుకే ఇది. ఒక ఆడది తనని రేప్ చేశాడు మగవాడు అంటే, అతనికి ఏన్నేళ్ళ శిక్ష పడుతుందో... మీరు పేపర్లు చదువుతూనే వుండి వుంటారుగా. ఊ! కాసుకోండి. నా బ్లౌజు చింపుకుని... శారీ పీలికలు చేసుకుని... జుట్టు రేపుకుని అరుస్తాను... మిమ్మల్నెవరు రక్షిస్తారో నేనూ చూస్తాను" అన్నాను ఉద్రేకంగా.

మ్రాన్పడిపోయిన సుందరమూర్తి అలాగే నిస్సహాయంగా నిల్చుండిపోయాడు. కళ్ళు మూసుకుని నుదురు చేత్తో పట్టుకున్నాడు. అంతే! మరికొన్ని క్షణాల్లో నిర్ఘాంత పోయాడు— తన చేతిని తీసుకుని కళ్ళకద్దుకుంటున్న నా చేతిని చూసి—

"నీరజా? ఏమిటిది? నిజంగా మీకు నా మీద కోపం, ద్వేషం లేదా? నేను చూస్తున్నది, అనుకుంటున్నది అంతా నిజమేనా? కలా?" ఆనందంతో గొంతు సరిగా రావటంలేదు— సుందరమూర్తికి.

"నిజమే మూర్తిగారూ! అపాలజీ చెప్పాల్సింది నేను. మిమ్మల్ని అపార్థం చేసుకున్నందుకు మీకు శత్రువుగా వచ్చిన నేను మీ దినచర్యచూసి, 'కృషితోనాస్తి దుర్భిక్షం' అన్న మీ మనస్తత్వాన్ని మెచ్చుకుని మీకు స్నేహితురాలినయ్యాను. అంతేకాదు—సూటిగా చెప్పాలంటే మీకు 'జీవిత భాగస్వామి'నవ్వాలని కూడా ఉంది. నాది దురాశ కాదనుకుంటే, మీ అభిప్రాయం కూడా తెలపండి. ఇంత డైరక్టుగా అడిగినందుకు మరోలా అనుకోకండి" అన్నాను.

వెంటనే సుందరమూర్తి నన్ను హృదయానికి హత్తుకున్నాడు.

మా వివాహం వార్త ఎనౌన్సు చెయ్యగానే ఆఫీసు స్టాఫంతా (ఆడామగా) ఆశ్చర్యపోయారు!!

అన్నట్టు, అసలువిషయం చెప్పటం మరిచిపోయాను- టెక్కుమాష్టర్‌గారు ఈ మధ్య లౌక్యం మాస్టరుగామారిపోయారు నా 'ప్రేమ' దెబ్బతో!!